# ప్రచారంలో దూసుకెళ్తున్న కోరం

- గల్లీ ఏదైనా కాంగ్రెస్ కే ఓటు అంటూ ప్రజలు భరోసా..
- ఇక సమరమే అంటున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..
- తిరుగులేని శక్తిగా ఎదుగుతూ ఇతర పార్టీలకు ముచ్చెమటలు..
- కల్వకుంట్ల కుటుంబం కల్వకోట్ల కుటుంబంగా మారింది..



**ఇల్లందు,నవంబర్13(కెరటం ప్రతినిధి)**

శాసనసభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెట్టాయి.ఎన్నికలకు మరో కొన్ని రోజుల సమయం మిగిలి ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ప్రజాక్షేత్రంలో విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు. గల్లీలు,కాలనీల్లో ర్యాలీలు, సభలు, సమావేశాలు, పాదయాత్రలతో అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు హోరాహోరీ ప్రచారం చేపడుతున్నారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో ప్రచారంలో హోరెత్తించేలా అభ్యర్థులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు.ప్రధానంగా ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీల కంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దూసుకుపోతున్నారు.గడిచిన రెండు నెలలకు పైగా నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనతో హోరెత్తిస్తున్నారు.క్యాడర్‌లో మరింత జోష్ పెంచేలా ఆత్మీయ సమావేశాలను అభ్యర్థులు నిర్వహిస్తు న్నారు. మరీ ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం నియోజకవర్గంలోని బయ్యారం మండలంలో ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేవలం కెసీఆర్ కుటుంభం భోగ భాగ్యాలు అనుభవించ డానికే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని,నాడు సామాన్యమైన కల్వకుంట్ల కుటుంభం నేడు కల్వకోట్ల కుటుంభంగా మారిందని,కెసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై విభేదించి బయటకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్ళపై బీజేపీ పార్టీ అండదండలతోనే ఐటీ సోదాలు చేశారని,ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్ళపై ఐటీ సోదాలు నిర్వహిస్తున్నారని చెప్పుకొస్తున్నారు.రాష్ట్రంలో ప్రతిపక్షాలపై దాడులు,ఐటీ సోదాలు,అక్రమ నిర్భందాలతో భయభ్రాంతుల కు గురిచేసినా బయపడేది లేదని,రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఈదఫా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**అభివృద్ధి కావాలంటే..కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి...**

అభివృద్ధి కావాలంటే..కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని, తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అరాచక పాలనను చూసి ఓటేయాలని కోరం కనకయ్య ఓటర్లను కోరుతున్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రచార అస్త్రంగా కాలనీలు,బస్తీలు తిరుగుతూ ప్రజల మద్దతును కూడగడుతున్నారు.గడిచిన పదేండ్లలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి,అక్రమాలు చేసిందంటూ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందున్న కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి అధికార పార్టీ అభ్యర్థి డిపాజిట్లను గల్లంతు చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పావులు కదుపుతున్నారు.కలిసి వచ్చే ఇతర పార్టీల నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పుతూ నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతూ పార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు కోరం కనకయ్య.






**Format C-1**

(for Candidate to publish in Newspapers/TV)

**Declaration about criminal cases**

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **PRASAD LAKAVATH, H.No:-2-77, GOVINDRALA VILLAGE, KAMEPALLI MANDAL, BHADRADRI KOTHAGUDEM DISTRICT-507182**.

Name of political party : **VIDHYARTHULA RAJAKIYA PARTY**,

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

Name of Constituency : **111-YELLANDU**

I, **PRASAD LAKAVATH** (name of candidate), a candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending criminal cases**

| Sl No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section of Acts concerned and brief description of offences) |
|---|---|---|---|---|
| 1 | (Case No. yet to be assigned) Additional civil judge, Additional judicial megistrate of first class, Khammam | FIR NO : 40/2014 Police station Karepalli | -PENDING- | 498/A IPC And 3 & 4 Dp Act Ps : Karepalli |

**(B)Details about cases of conviction for criminal offences**

| Sl No | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

*In the case of election to council of States or election to Legislative council by MLAs. mention the election concerned in place of name of constituency

Sd/ - **PRASAD LAKAVATH**


## బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా సత్యనారాయణ



**ఇల్లందు,నవంబర్ 13(కెరటం ప్రతినిధి):**

బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా తచ్చోడి సత్యనారాయణ దొర నియమితులయ్యారు. సోమవారం పట్టణం లోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షు లు ఇర్ప రవికుమార్ అధ్యక్షతన బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ..దేశ జనాభాలో 85% కంటే ఎక్కువ ఉన్న బహుజనులు రాజ్యాధికారా నికి దూరంగా ఉన్నారని వారిని ఏకం చేసి రాబోయే కాలంలో బహుజన రాజ్యం కోసం కృషి చేస్తామన్నారు. అందరికీ సమాన రాజకీయ,సామాజిక,ఆర్థిక పరిస్థితిలో రావడానికి బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు.భవిష్యత్తు మారాలంటే బహుజ నులకు రాజ్యాధి కారం రావాలని దానికోసం అహర్నిశలు కష్టపడతామన్నారు. ఇల్లందు గడ్డమీద కచ్చితంగా నీలి జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్,జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు,జిల్లా సీనియర్ నాయకులు పప్పుల గోపీనాథ్,రాయల శ్రీనివాస్, మండల నాయకులు రాజు, ప్రకాష్, మంగీలాల్, కాశీరాం, రాజేష్, వాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల పత్రాల తిరస్కరణ

**ఇల్లందు,నవంబర్13(కెరటం ప్రతినిధి)**

శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఇల్లందు నియోజకర్గంలో 59 నామినేషన్లు దాఖలు కాగా సోమవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పత్రాల పరిశీలన జరిగింది.ఈ పరిశీలనలో కాంగ్రెస్ ఐ అభ్యర్థి గుగులోత్ రవి నాయక్,యుగ తులసి పార్టీ అభ్యర్థి ఇస్లావత్ వినోద్,ఇండిపెండెంట్ అభ్యర్దులు కరపటి గోపాల్ రావుల పత్రాలను తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి కాషయ్య తెలిపారు.ఈ నెల 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తదుపరి తుది జాబితాను ప్రకటించనున్నట్లు ఆయన చెప్పారు.